పీడిత పాగా

రచన: సుధ

పాగా విడింది. సోమయాజుల పాగా విప్పబడింది. పాగా అంటే రూప భేదంలో టోపీ. ఈ టోపీ వేయడంలో శ్లేషార్థం వుంది. నిజానికి, సోమయాజులు-కొద్దికాలం క్రితం-టోపీ వేళాడనడంలో రెండర్థాలూ ఉండింతీరాయి; తన తలకు వేయబడిన టోపీతో అనేకరకాల టోపీలు వేస్తూనే వచ్చాడు గనుక ఇప్పుడా టోపీ-అదే అతని (విడకుండా ఉన్నంతవరకూ 'ఆయని') పాగా-ఆపాగా విడింది. విడి, అతని తలకు చుట్టుకుని 'ఆయన'గా చేయడానికి ముందటి తన సహజసిద్ధ భుజగ జాలను అలంకరించుకుని కిరీటంగా మారింది. ఈ మార్పు చూడడంతోనే, దానికి సంబంధించిన కొన్ని విషయాల ఈ కలంలోని సిగా, ఈ అక్షరాల రూపంలో బయటపడతానని సరదాపడి, నెగ్గించుకు తీరిందీ- తనతో పాటు మిగతవారికి కూడా తెలుపుదామని.

నిజానికి సోమయాజులంటే తనపై అధికారులుగాని, కింది ఉద్యోగులకుగాని పరిచయంటే చాలదు. అతన్నెగుగున్న నూటికి తొంభైతొమ్మిందికైనా జనాభాకు పరిచయం. ఇది అతని స్వభావానికీ, అలవాటుకీ సంబంధించినదే కావచ్చు. ప్రజాభిప్రాయంతో తేలినదానినిబట్టి అతనిభాగ్యతే అతనితో పరిచయదు. దీనికి పరిధైన కారణాలు అధికారరీత్యా ఏమీ ప్రకటితం కాలేదుగాని, గుజులుతోపాటు చిల్లర కారణాలు అనేకం.

నాకు తెలుస్తున్నది: పాచిచేసే పెంటమ్మ మొదలు పాలూ, నెయ్యీయిచ్చే పెద్దమ్మగారూ, సోమయాజులతో పరిచయమైనది అతని మిడాస్ పరదా. మిడాస్ ప్రొద్దుటేలేచి, మూలగదిలో కూర్చొని, తలుపులు బిగించి, బంగారు కణికలూ వగైరా చూచుకుంటూ మురిసిపోయేవాడు. మనవాడు, తనహోదాలో, ఒక చెక్కు బుక్కు చూసుకుంటూ, అటూ యిటూ విప్పుతూ ఏదో చేస్తున్నట్టు ఉండగలిగేవాడు. సంతోషం, దర్జా అనుభవిస్తున్నట్టు సోమయాజులు తనకు సెలాంచ్చే ఎవర్థో రొండ్థ రూపాయలు బ్యాంకులో వేసి, ఆ మర్నాటి నుంచీ పాచి పెంటమ్మ దగ్గర్నుంచి పాల నెయ్యి పెద్దమ్మ, ఈ మధ్య గల అందరితో నూ "ఇదిగో Bank నుంచి డబ్బు తెప్పిస్తున్నా-అనకర మ్మునడం"—కొంత మందికి రెండుమూడు రూపాయిలకు కూడ చెక్కులు ఇవ్వడం-ప్రొద్దుటే Bank నుంచి తెప్పించిన డబ్బుయి పోయింది; రేపుకలవు ఇక ఎటుండిగాని రాదనడం - ఇలా నానా తికమకలూ పెడుతూండేవాడు. భార్యకు కూడ అంతే. పట్టున ఓపదిరూపాయలు చేతికిచ్చిన సాహసం హోగేరు. ఏకోకొద్దిగా సామానులు తెచ్చిపడేశేవాడు. ఆవిడ ఏదన్నా లేదని పిలిచే, "ఇప్పుడెలాగ? Bank కట్టేస్తారు - ఇకరేపే"అనేవాడు. ఇలా ఆవిడ నిత్యం నానాబాధపడేది. ఇలాంటి పరదాల సోమయాజులతో, వాళ్లావిడతోపాటు పరిచయమైనవాళ్ళ సంఖ్య పెరిగిందంటే ఆశ్చర్యంలేదు. అయితే, సోమయాజులు పిసినిగొట్టు వాడుమాత్రం కాదు ఉన్నదానికి తగ్గట్టూ ఖర్చు చేస్తాడు. వచ్చిందల్లా-లేనిది తెచ్చిపెట్టుకుని, ఎంతో వున్నట్టుండబోవడంలో వచ్చింది, ఈ చిక్కంతా.

సోమయాజుల స్వభావానికి మనస్తత్వ వేత్తలు ఏం కారణం చూపుతారోగాని, నా పరిశీలనా నిర్వచనం ప్రకారం ఇది అతనిలోని వంశ మర్యాదకు సంబంధించిన ఒక విచిత్ర వ్యవహారం. వాడితాత-ఆయనా సోమయాజులే (పేరుకి)—బ్రతికున్న రోజుల్లో, మంచిస్థితిలో బ్యాంకు అకౌంటుల మీద గడిపాడు జీవితం. మాట్లాడితే చటుక్కున చెక్కు బుక్కు తీసి చెలామణీ చేసేవాడు. ఆయనంత స్థితిపరుడు కావడానికి కారణాలు చాలా రకాలుగా చెప్పుకునేవాళ్ళు. మొత్తానికి అది సత్యంగా ఉద్యోగంమీద సంపాదించిందిమట్టుకుకాదు. ఉద్యోగం కూడ మంచి హోదాలోనే పోయింది.

వీడికి ఆ పేరేపెట్టడం (నిజానికి వీడికి మిగిలింది ఆ పేరేగాని, ఆస్తీబాపకు ఆస్థులుతప్ప మరేమీమిగలలేదు.) ఎవరో ఒకరు తాతగారిలాంటి తెలివిబాబూ అనడం - తాతగారిలా ఏ తాశిల్దారో అయితీరతాడు అనడం.....ఇశ్శ్రీదిబుధ వాక్కులతో, వాడు నిజంగా తాతగారే అయి పేరునిలబెట్టాలనీ, అలాగే డాంబికంగా వుండాలనీ శిరసర్పుకుని ఎలాగూ త్వరలో పెద్ద అధికారి అయి, మంచి సంపాదన చేయగలననీ-అప్పకు చలాయించవలసిన దర్జాను యిప్పట్నుంచీ సాధకంచేయడం అవసరమని నలుగురికీ (వైకి) ఎంతో వున్నట్టు నమ్మకం కలిగేలా చెక్కుబుక్కులు వాడడం వగైరా-సరదాలు అలవాటు చేసుకున్నాడు. నిజానికి ప్రస్తుతాని కిదంతా అ ప్రస్తుత మే అయినా మావాడి వింత సరదాలనురించి కొంతైనా చెప్పడం సరదా పేసి చెప్పవలసివచ్చింది. మీరూ సరదాగా తీసుకుంటే సరేపోతుంది. ఇక అసలు కథలోనికి రానేవచ్చాం.

ఎంతమందికి ఏవిధమైనఅయిష్టతవున్నా గత రెండుమూడు సంవత్సరాలలో రాజకీయార్థిరంగాలలో కలిగిన మార్పుతో చలామణీలోనికి వచ్చిన మామగారికటాక్షవీక్షణమాత్రాన "సోమయాజి" గాలిలేని కుర్చీనుంచి ఎగిరి గాలికింద కుర్చీలో పడ్డాడు. భుజంమీది కండువా ఎగిరిచుట్టుకుని తలమీద కూర్చుంది. అసలే బహుసునిశితమైన తేలుకొండెలాంటి గుణం-మరి అది ముదిరితే ఏమయ్యేదీ ఏ శాస్త్రకారుడూ చెప్పినట్లు నాకు తెలీదు. అధికారం రాబడి రెండూ పెరిగాయి. దీనితో కొంతమంది లోపల యిష్టంలేకపోయినా ముఖస్తుతి చేయడం వగైరాలతో అనవసరంగా ఉబ్బితబ్బిబ్బై పోతున్నాడు. పై అధికారులకు కూడా సోమయాజిని ఇలా లేవనీయడ ఇష్టం లేకపోయినా, పుంకుబకి మామగారి ప్రాబల్యంతో చేయక తప్పలేదు. అయినా ఒకకన్ను వేసే వుంచారు. సోమయాజి మామగారి ఆసరా చూసుకుని పై అధికారులతోనూ, తన ప్రస్తుతహోదా వారితోనూ కొంచెం డబాయింపుగానే పోవడంకూడ దీనికి ముఖ్యకారణం.

అప్పటికి ఈపాగా వయస్సు ఆరు మాసాలు. ఈఆరుమాసాలూ అయిష్టంతోనైనా, అందరూ సోమయాజుల 'గారు' అంటూ 'తిమర్సి' చేయక తప్పలేదంటే అయిన అధికారం, ఆధిపత్యం అగ్రమవుతుంది. ఈ తన అధికార నిర్వహణకి తగ్గహోదాతో నిర్లక్ష్యంగా దర్జాగా ఉండే ఆర్థికసోమత లేకపోవడం సోమయాజిగార్ని తన్నార్జార్నేవనజాగ్రత్త ఆలోచించవలసిన అవసరం కలగజేసింది. తనజీవితంలో వచ్చిన మార్పుతో తను సంతృప్తి పొందలేదు. జీతం ద్వారా నే తను కోరుకునే స్థోమతి రావడం ఇంతలో సాధ్యంకాదు—ఎప్పటికీ నేమో కూడా. నోరుతెరచి పార్టీలను అడగడం గౌరవభంగంగా భావించేవాడు డబ్బుమట్టుకు రానాలనే ఎంతో కోర్కె! అయితే చిన్నచిన్న మొత్తాలు స్వీకరించడం తనకు చిన్నతనం. పార్టీలు ఈ వింత మనస్తత్వాన్ని అర్థం చేసుకోలేకపోయేవారు. సోమయాజుల జీవితానికి ఇదొక యుగసంధిగా తయారైంది. ఏం చేయాలో తోచక, వచ్చినవాళ్ళమీద చిందరించుకునేవాడు. అలాంటప్పుడు రాదలచుకున్నదికూడ వెనక్కి పోవడంలో ఆశ్చర్యం లేదు.

ఆయన చేతిమీదుగా ఎవరికీ ఏవుపకారం జరక్కపోతే పోయె, అసలు తను వుద్యోగరీత్యా చేయవలసిన పనికూడా కానిచ్చే వాడు కాడు. ఏదోవంక మూపో ఏదో ప్రశ్న వేసో కాగితాన్ని తిప్పించేవాడు గాని వ్యవహారం తేలనిచ్చేవాడుకాడు. కలంలో సిరావున్నంతసేపూ తగిలేచోటూ తప్పేచోటూ, తెలిసేదికాదు ఈ ద్రిక్భావనా ప్రపంచాంచలాల తేలియాడే మహావికలంలా నడిపించేవాడు.

ఇలా సోమయాజులగారి ప్రతిచేష్టా చెప్పుకు రావాలంటే బ్రహ్మాండమైన గ్రంథం తయారవుతుంది. ఎవరూ చదవరేది కావచ్చుకూడా. ముఖ్యంగా చెప్పేదేమ చాలా పరిమితమైనదైయుండడం ఇంతకన్న వివరంగా చెప్పే పావకాశంలేదు. ఇప్పటికే మీకు ప్రస్తుత పరిస్థితి, అసలు ఆయన తత్వం విశదమైంది గనుక, యీ ఎగిరి చుట్టుకున్న 'పాగా' విడిన విషయానికి సంబంధించిన చివరి ఘట్టం సమీపంలోకి వచ్చేద్దాం.

ఈపరిస్థితులలో సోమయాజులకి పాతస్నేహితుడొకడు దేవుడులా దొరికాడు. పరిస్థితులన్నీ కూలంకషంగా చర్చించి, సోమయాజులుచేస్తున్న పొరపాటు నచ్చజెప్పాడు. తినకు ధనం సంపాదన పెరిగి, బాధ తగ్గే, ప్రజల్లో మెప్పు పొందే, పైరాగి చిటికె చెప్పాడు. అప్పటికీ అనుమానిస్తే, 'నీకేమి అవసరం లేదు—నువ్వలావుండు—నేనంతా చక్కబెట్టి వసూలు చేస్తానని ధైర్యం చెప్పి ఒప్పించాడు. ఇలా చేయడంలో ఆ స్నేహితుడికి స్వంతి లాభం లేకపోలేదు. అతనికి ఆమధ్య, ఉద్యోగం కుదరకైతేనేం, లేక, ఉన్న ఉద్యోగం తిండి పెట్టలేని కారణంగా పక్కగా మరో ధనాదాయ మార్గం అవలంబించవలసిన అవసరం కలిగైతేనేం, చిన్నతనపు స్నేహాన్ని పురస్కరించుకొని సోమయాజుల మీద వాలాడు. ఈసందిగ్ధావస్థలో ఎటూ తేలలేకుండా వున్నవాడికి తరణోపాయం చూపనూవచ్చు-తనూ ఏదో యిధాశక్తి తంటాలుపడవచ్చు-అనే సదుద్దేశ్యంతో.

మరుక్షణంనుంచీ, ఈ స్నేహితుని ఏజెన్సీద్వారా బోలెడు కేసులు బుక్ కావడం;తిద్వారా అడ్వాన్సుల రూపేణా మొత్తాలరూపేణా, తరచూ పెద్దపెద్ద మొత్తాలు చేతికిరావడం సోమయాజులకి సంతోషం గూర్చిందంటే ఆశ్చర్యంలేదు. అయితే, స్వభావంలోమట్టుకుఅంతమార్పు వచ్చిందని చెప్పడానికేమీలేదు. లేనిది తెచ్చిపెట్టుకుని, ఉన్నట్టు నటించబోవడంలో అసలు, నిజం చెప్పడమే మర్చిపోయిన మధ్యతరగతి మనిషి చటుక్కున అలవాటునుంచి ఎలా అవతల పడతాడు? అయినా, ఈ ఏజెంటు స్నేహితుని ప్రభోగ ప్రభావంవల్ల, (పని చేయడంమాట ఏమయినా) వచ్చిన పార్టీలతో కొంచెం నవ్వడం, అట్టే చిరాకు పల్లడికాకుండా ఉండగలందులకు వీలైనంతసేపూ మాట్లాడకుండానే వుండడం, సాధ్యం చేస్తున్నాడు. అంతకూ తప్పనిసరయితే, 'సరే-చూద్దాం.' అని ఒక్కబంగారు వాక్యంతో ముగిస్తున్నాడు. ఇదంతా ఓ పదిహేను రోజులముచ్చట. ఇంతలో సోమయాజులపలుకుబడి మామగారి రాకతో ఇంతదారిలోకి తీసుకువచ్చిన స్నేహితుని నోట్లో కరక్కాయపడింది. అతని సఫలమైందనుకున్న ప్రయత్నం రాలిపోయింది. అయితే ఈ సంబంధంతో కొంతకాలం ఓ నాటకం ఆడకపోలేదు.

ఈమధ్య స్వతియిల్లు, స్వవిషయం, మర్చిపోయి, రాజకీయాలలో ప్రయాణాలు, ఉపన్యాసాలు, చందాలు, సన్మానాలు వగైరాలతో మునిగి పోయిన సోమయాజుల పలుకుబడి మామగారు-కూతుర్ని చూద్దామన్న కుతూహలంతో ప్రోగ్రాం వేసుకునైతేనేం, లేక, వచ్చినప్రోగ్రాంలో దగ్గరున్న కూతుర్ని చూద్దామనైతేనేం-అల్లుడుగారింటికి రావడం జరిగింది. సోమయాజులు ఆఫీసునుంచి ఇంటికి వచ్చేసరికే సుపుత్రికద్వారా సర్వవిషయములూ తెలుసుకున్నవాడై, సలక్షణంగా స్నానభోజనాదులు ముగించుకుని, వాల్చున్న పడకకుర్చీలోవాలి, ఈ దిగ్విజయయాత్రలో భక్తకోటి సమర్పించుకున్న సుప్రసిద్ధలంకబాపటు పొగచుట్ట అంటించి, ఆమేఘాల మేడలు నిర్మిస్తూ ఆలోచనలలో మునిగివున్న సమయంలున, సోమయాజులు చురచుర ప్రవేశించినవాడై మామగారి సుద్దేశించి యిట్లనియె:

"ఇదిగో! ఎంతసేపయింది? మీరొచ్చి. మీ ప్రోగ్రాం నిన్నసే విన్నాను. ఇంతవరకూ వచ్చినవారు ఇక్కడకు వచ్చి వెడతారనే అనుకుంటున్నా..."

"అబ్బ-ఏమి రావడమోయ్? చావడానికూడ తీరిక కలుగనిచ్చేలాలేరు, ప్రజ. బ్రహ్మాండమైన ప్రయత్నంమీద ఈపూట అవకాశం కలుగజేసుకుని ఇక్కడకు రాగలిగేను. మళ్ళీ, రేపు ఓ యాభైమైళ్లప్రోగ్రాం-దేశం తల్లడిల్లిపోతూంది. పాపం, ప్రజలు పరియైన నాయకునిలోపం తపించిపోయి, మా వూరంటే మా వూరని చంపుకుతినేస్తున్నారనుకో. సరేగాని - వెళ్లి భోజనం వగైరాలు పూర్తిచేసుకురా - కూర్చుందాం. నీతో చెప్పవలసింది చాలా వుంది. నిన్నుగురించే ఆలోచిస్తున్నా. నువ్వూ వచ్చేటప్పటికి పూర్తవుతుంది." అని, ఆరిపోయిన చుట్టశేసాన్ని అంటించి పొగలలో మునిగాడు.

భోజనానంతరం సోమయాజులు సభార్యాగా మామగారి సరసను చేరాడు. తమ లపాకులు వేసుకుంటూ, గొంతు సవరించుకుని. మామగారు, తనుండవలసిన తీరు, హోదా, సంపాదనామార్గాలు సర్వం బోధించాడు. తాలూకా అధికారం సంపాదించిన ఈ ఆరుమాసాలలోనూ కనీసం ఒక్కమేడయినా కట్టించి, ఓ పదెకరాలభూమి కొనగలిగివుంటాడని అనుకున్నానన్నాడు. తను ప్రస్తుతం. వుంటున్న ఇంటిలోనేవుండడం చాలాగర్హించిన తనం అన్నాడు. అతిత్వరలో జిల్లా అధికారిగా చేసేందుకుకూడ పునాదులు వేసేనని చెప్పాడు. ఏదైనా బిలుసుండగానే చక్కబెట్టుకోవాలనీ. ఈ ప్రపంచంలో శాశ్వతమనేది ఏదీ లేదనీ, అంచేత ఎల్లకాలం ఈ ఉద్యోగంలో వుండితీరతానే, అజ్ఞానంలో వుండిపోగూడదనీ, వీలున్నంతా సంపాదించుకుని జాగ్రతపడడం-ముఖ్యంగా అనునిత్యం మారిపోతున్న ఈ రాజకీయ మహా సంక్షోభంలో - ఎంతైనా అవసరమనీ ప్రబోధించాడు.

ఈ విషయంలో తను ఏవో పురాతన భావాలు, నీతులు మనసులో ఉంచుకుని, పార్టీలదగ్గిర డబ్బుతీసుకోవడం తప్పనీ వగైరా పొరపాటు ఊసులు కలిగియుండకూడదని హెచ్చరించాడు. తనైనా జీవితంలోనం ఇదివరకు ఎంతో త్యాగం చేసి, ఇప్పుడు స్వతంత్రం సంపాదించి పెట్టినవాడే అయినా, ఇప్పుడు స్వవిషయంలో జాగ్రత పడడం అవసరం గనుకనే, ఇలా దిగ్విజయ యాత్ర సాగించి ఏదో పోగుచేసుకో గలుగుతున్నాననీ—ఆయన ఈ పలుకుబడిలోవుండి పనులు చేయించ గలిగినంత కాలంలోనే తన పనులన్నీ చక్కబెట్టుకుని స్థిరపడి కూర్చునేలా చేసుకోవాలనీ —రాజకీయ ప్రస్తుత పరిణామంలో ప్రజలు తనను ఇంకెంత కాలం నమ్మగలిగేనీకూడ చెప్పడం కష్టమనీ—అంచేత, తినుకూడ సుమారు ఓ పందెకరాల సుక్షేత్రం శాశ్వతంగా మనతే పిల్లలకు వుంటే చాలునని భార్య చేరకొని పాలెకానని - ఏవేవో చెప్పి నచ్చబుచ్చాడు. సోమయాజి నిపుణ్యగా మార్చగలిగాడు. వెంటనే సోమయాజుల చేత (భార్య పేర) ఇనుము, సిమెంటు వగైరా పర్మిట్లకు దరఖాస్తులు రాయించి స్వయంగా తనే తీసుకున్నాడు. పర్మిటు రాయించి పంపిస్తానని, ఈలోపు ఎలా మేడకు కావలసిన డబ్బు సంపాదించి సిద్ధపరచివుంటే మూడు నెలల్లో ముచ్చటైన భవనం తయారై యుండుంటుందనీ, ఈ లోపులోపుద్యోగం కూడ పెద్దదయితే తనో చిన్న కారు కూడా కొనిస్తానని, ఎన్నో విధాల ఆశలు చిగుళ్ళు పొచ్చరించి, ఒప్పించి, మర్నాటినుంచీ ఇవన్నీ అమలులోకి వచ్చేలా తన ఏర్పాట్లు చేసి చక్కా వెళ్లాడు.

అంతే — సోమయాజిలో ఆశ్చర్యం కలగించే మార్పు, ఆ మర్నాటినుంచీ! మనిషి మెట్టుకి పాయాడు. వచ్చిన వాళ్ళందరితోనూ ఎంతో నెమ్మదిగా మాటాడడం, రానివాళ్ళని గురించికూడా ప్రస్తావించడం ..... బహు సున్నితంగా ఒడికుంన్నాడు (నూలుకాదు బాబూ). అచ్చాఇలాంటి మంత్రాన్నే ఉపదేశించి అమలులోనికి తెస్తున్న స్నేహితుణ్ణి పలుకరించడమే మానేశాడు.

మంత్రగాడు మొలిపించిన మామిడి చెట్టులా మూడు నెలలు దాటే సరికి సోమయాజులగారి భవనం దీపాలు పోసుకుంటూ బ్రహ్మాండంగా తయారై యుండుకుంది. సోమయాజుల హోదా, ఆపాలంతో ఇంటిచుట్టూ పార్టీలు నోట్లు మూటలుగా తయారై, సోమయాజుల సంపాదన "మూసే వాళ్ళకి కళ్లు కుడుతుండం"టే ఏదో సామెతగా వాడేశాననుకో కూడదు.

మోసగింపబడ్డ మొదటివాటాదారు స్నేహితుడు ఈ పరిస్థితుల అవకాశం ఉపయోగించుకుని, సోమయాజి నిఓ చూపు చూడ్డంలో ఆశ్చర్యమూలేదు. ఇష్టంలేక, ఇచ్చుకోలేక, పోయినాకూడ పని నెరవేరమార్గంలేక తప్పనిసరిగా ముడుపులు చెల్లించినవారు, డబ్బు పోసుకున్నాక కూడ తమ పని లాభకరంగా నెరవేరని కారణాన అసంతృప్తులైనవారు ఇవ్వడానికి డబ్బులేక వ్యవహారం పైసలు చేసుకోలేక బాధపడేవారు-డబ్బున్నా లంచం పెట్టడం యిష్టంలేక పని నెరవేర్చుకోడం కోసం పట్టుదల వహించినవాళ్లు...వీరిలో కొంతమంది ఇకని అనుచరులయ్యారు.

ఇదేసమయంలో సోమయాజుల పలుకుబడి మామగారి దిగ్విజయయాత్ర, అందలి సన్మానాలు సంపాదనలూ గురించి ప్రజలలో కలవరం భయులుదేరింది. ఆయన భార్యపేర కొన్న భూములు, అల్లుడి కోసం అర్డరుచేసిన ఆస్టిన్ కారు, ఇళ్ళస్థలుల తిపిసీట్లు, బహిర్గతంగా ఆయని ఉపన్యాసాలు, అంతర్గతంగా ఆయన నాటకాలు గురించి తర్కవితర్కాలు బయలుదేరి, ఆయని టోపీలు అర్థమయ్యాయి. ఇంతకాలం ప్రజలు ఆయనకు చేసే అభినందనసన్మానాలు, ఈతూరి తాము చేయనున్నవి అవధరం ఏర్పడిందని గ్రహించుకుని వివిధరకాల, ప్రదేశాల, జాతిపెద్దలు, రాళ్లగుట్టలు వగైరా; ఆశ్వీన పంపు సభ్యులై సమయానికి ఎగురు చూస్తున్నారు. ఈ పరిస్థితులను అవగాహన చేసుకున్న ఆయన అల్లుడు సోమయాజులకు పరిస్థితులను హెచ్చరిస్తూ, జాగ్రత్తతో మెలగవలసిందనీ, ఎటొచ్చి ఏదివచ్చినా పర్దాపేందుకు వీలుండే విధంతోనూ విధానంతోనూ మెలగుతూ దీపం ఉండగానే యిల్లు చక్కబెట్టుకోమనీ, ప్రబోధాత్మకమైన సలహా ఇచ్చాడు.

సోమయాజుల గురించి ప్రజల్లో ఏర్పడిన అసంతృప్తి, ఆయన అచిరకాలంలో సంపాదించిన ఆస్తి, అధికారంతో ఆయన చేసే అన్యాయాక్రమాలు, ప్రజలను పెట్టే యిక్కట్లు, వీటిని అరాగా తీసుకుని ఆయన్ను గురించి పైవారికి అర్జీలు రాయడం రాయబారాలు వెళ్ళసెంపరకూ వచ్చింది.

అటు మహానాయకుడు మామగారి మీద జరిగేతతంగానికి అల్లుడు సోమయాజుల పరిస్థితులను అవకాశాగా తీసుకోవడం, ఇటు సోమయాజులమీద జరిగేతతంగానికి మామగారి మహానాయకత్వాన్ని జతపర్చడంతో ప్రజలు వారూ వీరూ ఏకమయ్యారు. మొదటిలో పై అధికారులు అంతపట్టించుకోక పోయినా, రానురాను పరిస్థితులుపాడై, ఇక తగిన చర్య తీసుకతీరవలసిన అవసరంఏర్పడింది. దీనికితోడు రెండుమూడు కేసులు ప్రత్యక్షంగా పట్టిచూపించడంతో సోమయాజులగారి అధికారాశ్వాసం అంతిమై, ఆయనతలకు బిగుసుకున్నపాగా ఉక్కిరిబిక్కిరై, ఊడి ఊరుకుంది.

రాత్రి రాత్రి ఆకస్మాత్తుగా సోమయాజులను తీసుకువెళ్ళి ఆపాయంలేకుండా రక్షకభటుల ఆధీనంలోవుంచారు. ఏ ఎగుమతి దిగుమతులూ జరుగకుండా ఆయన ఇంటిగదులన్నీ ఉన్నవి ఉన్నట్టూ సీళ్లు వేసి, ఆయనభార్య వాడుకునేందుకు ఒకవిధి కొట్టుమాత్రం విడిచి అందులోనే ఆవిడకు భయంలేకుండా జోడాపోలీసులను కాపలావేశారు.

ఇదంతాజరిగి ఒకవారం. ఈ విషయాలన్నీ వింటూవస్తున్నా. ఈ లోపులో సోమయాజి (ఎవరో) జామీనుమీద బయటకు వచ్చినట్టువిన్నాను. వచ్చినా ఆ విధికొట్టులోనే వుంటున్నట్టు.

ఇదీ: ఈ సాయంత్రం ఇలావస్తూ, బండిలేకుండా నడిచిపోతున్న విడినతల పొడగలవాడైన సోమయాజులనుచూసి, రూపొందిన - భుజాన్నున్న రోజులసోమయాజులకండువా — ఎగిరి తలకుచుట్టుకుని చేసిన పై ఇంతహంగామా మింజామతే — విడిన, చారిత్రక విషయాకల్పిత చిత్రం.

తిరువాన్‌కూర్ సైనికదళంవారి పెరటితోట

మద్రాసు పోర్టుసెంట్ జార్జికోటలోని తిరువాన్‌కూర్ మొదటి సైనికదళంవారు పెపకం చేసిన కూరపాదులు.